తేదీ : జులై 05, 2018

**నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ప్రతాప్‌గఢ్, ఉత్తర్ ప్రదేశ్ పై, భారతీయ రిజర్వ్ బ్యాంక్, జరిమానా విధించినది.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47(A) 1 (c) (సెక్షన్ 46 (4) తో కలిపి), క్రింద తమకు దఖలుపరచిన అధికారాలతో, భారతీయ రిజర్వ్ బ్యాంక్, నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లి., ప్రతాప్‌గఢ్, ఉత్తర్ ప్రదేశ్‌పై, రూ. 5,00,000 (రూపాయిలు ఐదు లక్షలు) నగదు జరిమానా విధించినది. ఎక్స్పోజర్ నిబంధనలు, చట్టబద్ధ/ఇతర పరిమితులు, 'మీ ఖాతాదారుని తెలుసుకోండి' (KYC) నిబంధనలు, పరపతి సమాచార సంస్థలలో (CICs) సభ్యత్వం పొందుట, అంశాలకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను / మార్గదర్శకాలను ఉల్లంఘించినందువల్ల, ఈ జరిమానా విధించడం జరిగింది.

రిజర్వ్ బ్యాంక్, నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి బ్యాంక్, లిఖితపూర్వక జవాబు సమర్పించినది. ఈ విషయమై నిజానిజాలు, పరిశీలించిన పిమ్మట, ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేననీ, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజీష్ దర్యాని**

**పత్రికా ప్రకటన: 2018-2019/44** **అసిస్టెంట్ మానేజర్**